**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 5 జనవరి, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కర్నూలు జిల్లాలో కావేరి కంపెనీ జాదు రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ...**

**ఆర్యా!**

కర్నూలు జిల్లాలో కల్తీ పత్తి విత్తనాల వల్ల 18 మండలాల్లో 7258 ఎకరాల్లో 1889 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కానీ వాస్తవానికి కావేరి కంపెనీ జాదు రకం పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు మూడు వేల మందికి పైగానే ఉంటారని అంచనా. ఇందులో అత్యధిక మంది కౌలు రైతులు కూడా ఉన్నారు. ఈ సమస్యపై నేను ఈనెల 4వ తేదీన గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో స్వయంగా రంగారెడ్డి అనే రైతు పొలాన్ని పరిశీలించాను. సదరు రైతు 7 ఎకరాలాల్లో జాదు పత్తి విత్తనం వేయగా మొత్తం ఏడు ఎకరాలకు కలిపి 10 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది అని తన ఆవేదన వెలిబుచ్చారు. దీన్ని బట్టి పరిశీలిస్తే కావేరి పత్తి విత్తనాలు వేసిన రైతులు ఎంత నష్టపోయారో అర్థం అవుతుంది. ఈ సమస్యపై మూడు నెలల నుండి రైతులు ఆందోళన చేసిన ఫలితంగా సైంటిస్టులు, అధికారులు, కంపెనీ యజమానులు ఉమ్మడిగా సర్వే చేయగా 50 నుంచి 70 శాతం పంట నష్టం జరిగినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రైతులు ఎకరానికి 50,000కు పైగా పెట్టుబడి పెట్టారు. కానీ దిగుబడి మాత్రం ఒకటిన్నర క్వింటాళ్ల మాత్రమే అంటే రూ.13,000 మాత్రమే వచ్చింది. ఈ పత్తి విత్తనాలు వాడటం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. నకిలీ విత్తనాలు జిల్లాలో యదేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు కూడా వైఫల్యం చెందారు అని రైతులు నా దృష్టికి తీసుకువచ్చారు. కావున తమరు జోక్యం చేసుకుని కావేరి, జాదు విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు న్యాయమైన నష్టపరిహారం ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
కేంద్ర కమిటీ సభ్యులు